

కమాన్‌పూర్: జూలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రామగిరి : కల్వచర్ల లో చాయ్ తాగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకూ సంక్షేమం

- గులాబీ శ్రేణుల ఇంటింటా ప్రచారం



మంథని రూరల్: పోతారంలో ప్రచారం చేస్తున్న సుమలత శంకర్‌లాల్, అనంతరెడ్డి

మంథని రూరల్,నవంబర్ 3: రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గం రాజేశ్ అన్నారు. మండలంలోని కాకర్లపల్లి, పోతారం, గుంజపడుగు, వెంకటాపూర్, మల్లెపల్లి, నాగారం, కన్నాల, పుట్టపాక, అక్కెపల్లి తదిరత గ్రామాల్లో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్, పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్వంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదన్నారు. ఓట్ల కోసం కాకుండా ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కనవేన పద్మ కొమురయ్య, కుంట రాజయ్య, ఎరుకల తిరుపతమ్మ, రొడ్డ మమత శ్రీనివాస్, రాజయ్య,ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, తొంబూరపు సుజాత తిరుపతి, మిరియాల ప్రసాద్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, బూడిద మహేందర్, వెంకటేష్, మధూకర్, ప్రశాంత్, సతీష్, సుమన్, ఆకుల రమేష్, కారెంగుల సురేష్, మల్లయ్య, సాయి, మల్లారం బాపు, సురేస్, మహేందర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

**పుట్ట మధును గెలిపించండి..**

కమాన్ పూర్, నవంబర్ 3: కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు జూలపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**లోంకకేసారం, కల్వచర్లలో ..**

రామగిరి, నవంబర్3 : కల్వచర్ల, లోంక కేసారంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ శారద కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేంకేసి రవీందర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, సర్పంచ్‌లు ప్రతిమ పీవీ రావు, ఎండీ మంజూర్ అహ్మద్, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, నాయకులు దామెర శ్రీనివాస్, బొంకూరి పోశం, మెట్టు కిష్టయ్య పాల్గొన్నారు.

**ఆశపడితే గోసపడుతం**

ముత్తారం, నవంబర్ 3 : కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలకు ఆశపడితే గోసపడుతామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, ఓడేడ్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరించారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను అధిక మెజార్టీతో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, మండల ఉపాధ్యాక్షుడు పూదరి మహేందర్, ఉప సర్పంచ్‌లు దేవునూరి సతీశ్, భాను కుమార్, ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు బేద సంపత్, ఇల్లందుల అశోక్, ఆర్‌బీఎస్ ఓడేడ్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పాపారావు, పార్టీ సీనియర్ నాయకులు శేరు స్వామి, ఇందారపు లక్ష్మీ, ఇనుముల శ్రీనివాస్, కుమార్, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



:ముత్తారం: ఓడేడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# 7న సీఎం సభకు కుటుంబంతో కలిసి రావాలి

**ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి**



మాట్లాడతున్న ఎక్కటి ఆనంతరెడ్డి

మంథని, నవంబర్ 3: ఈ నెల 7న మంథనిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రజలంతా కుటుంబ సమేతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధి అంటే తెలియని మంథని ప్రాంతానికి, కేవలం నాలుగేళ్లలో అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు పుట్ట మధుకర్ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ఈ నెల 7న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, పర్శ బక్కయ్య, కొలిపాక సత్తయ్య,గట్టు శివ శంకర్, రాజమల్లు పాల్గొన్నారు.



మహదేవపూర్ : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

# కొనసాగుతున్న వలసల పర్వం

- బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ ,బీజేపీ శ్రేణులు
- గులాబీ కండువాలే కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్

మహదేవపూర్, నవంబర్ 3 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో చేరికల పర్వం కొనసాగుతున్నది. మంథనిలోని రాజగృహలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల రాందాస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి లింగాల ప్రభుదాసుతో పాటు 20 మంది యువకులు, బీజేపీకి చెందిన కారెంగుల రామకృష్ణ, పోతుల వంశీ, అట్టేం రాజేందర్, నీలారపు మహేందర్, రాంశెట్టి రాకేశ్, కాల్వపల్లి రవీందర్, శ్యామల ప్రవీత్, పెద్దింటి మధుకర్, శ్రీశైలం, లక్ష్మీ నారాయణ, లింగాల నిరంజన్, కడార్ల రాజేశ్ తో పాటు సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పుట్ట మధు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమం, పుట్ట మధు సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరినట్లు పార్టీలో చేరిన వారు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటా మన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, ఇబ్రహీం, కడారి రమేశ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొ న్నారు.

**నర్సింగాపూర్ నుంచి..**

మహాముత్తారం, నవంబర్ 3: నర్సింగాపూర్‌కు చెందిన పలువురు నాయకులు మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చే రారు. కార్యక్రమంలో లక్కీ రెడ్డి ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకులు**

మల్హార్, నవంబర్ 3: మల్లారం, చిన్న తూండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. చిన్న తూండ్ల నుంచి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఓరు గంటి మొగిలి, బీజేపీ సీనియర్ నాయకుడు ఆవిర్నేని అచిత్ రావు, గంప రాజయ్య, పెద్దతూండ్ల యువకులు 100మంది బీఆర్ఎస్ లో చేరారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చైర్మన్ చెప్యాల రామారావు, బీఆర్ఎస్‌వై యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీష్, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పులిగంటి రాములు, మిరియాల దిలీప్ రావు, పోట్ల రాజయ్య పాల్గొన్నారు.

**కాళేశ్వరం నుంచి..**

కాళేశ్వరం, నవంబర్ 3 : కాళేశ్వరం సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సూమరు 100 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, మద్దులపల్లి గ్రామానికి చెందిన 50 మంది గ్రామ యూత్ అధ్యక్షడు పూతల సడవలి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కాటారం నుంచి..**

కాటారం : మండలంలోని బయ్యారానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఆ గ్రామ మహిళలు స్వచ్చందంగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు వారికి శుక్రవారం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జక్కు రాకేష్, భూపెల్లి రాజు, రామిల్ల కిరణ్, సౌజన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం : బీఆర్ఎస్‌చేరుతున్న మద్దులపల్లి యూత్ సభ్యులు

# పెంచికల్ పేట్‌లో వ్యవసాయ విద్యార్థుల పర్యటన



పెంచికల్ పేట్‌లో అవగాహన కల్పిస్తున్న ఏవో ప్రమోద్

కమాన్‌పూర్, నవంబర్ 3: పెంచికల్ పేట్ గ్రామంలో శాస్త్రవేత్త పిల్లి కిరణ్ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొండ వెంకటేశ్ అధ్యక్షతన మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ కళాశాలకు చెందిన 8 మంది వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులకు విద్యార్థులను కేటాయించారు. రాబోయే కాలంలో వేయబో యే పంటల గురించి అవగాహన కల్పించారు. పలు అంశాలను రైతులు, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి ప్రమోద్, ఉప సర్పంచ్ లింగాల కుమార్, రైతులు ఉన్నారు.